క్లుప్తంగా

13 మంది నామినేషన్‌ల దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న దుర్గాకుమారి

గిద్దలూరు రూరల్: గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 13 మంది నామినేషన్‌లు రిటరిన్నింగ్ అధికారి డి.నాగజ్యోతికి అందజేశారు. వైఎస్సార్ సీపీ నుంచి కుందూరు కల్పన తరఫున ఆమె సోదరుడు ఉడుముల అశోక్‌రెడ్డి, గుల్లా పద్మ, చెరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రమణారెడ్డిలు నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ నుంచి ముత్తుముల అశోక్‌రెడ్డి, ఆయన భార్య ముత్తుముల పుష్పలీల, కాంగ్రెస్ నుంచి పెద్ద రంగస్వామి, ఇడియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ నుంచి షేక్ మహబూబ్‌బాషా, స్వతంత్ర అభ్యర్థులుగా వరికుంట్ల ప్రసాద్, పిడతల వెంకటరమేష్ కుమార్‌రెడ్డి, బొంతా రంగారెడ్డి, వీరంరెడ్డి ఉషారాణి, కొప్పుల నరసింహులు, జైభీమ్‌రావు భారత్ పార్టీ నుంచి దాసరి బాబూరావు, బహుజన సమాజ్ పార్టీ నుంచి ఇసుకల జయరాజు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి జానావత్ ఠాగూర్ నాయక్‌లు నామినేషన్లు వేశారు.

మార్కాపురం టౌన్: మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు తరఫున ఆయన భార్య దుర్గాకుమారి బుధవారం ఒక సెట్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు అందించారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

కురిచేడు: వారం రోజులుగా భానుడి ప్రతాపానికి వృద్ధులు అల్లాడిపోతున్నారు. మండలంలోని పడమరవీరాయపాలెం గ్రామానికి చెందిన బొరిగర్ల గాలెయ్య (65) మృత్యువాతపడ్డాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వృత్తికే వన్నె తెచ్చిన రామచంద్రారెడ్డి



రామచంద్రారెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ ఓసూరారెడ్డి, ఉపాధ్యాయులు

బేస్తవారిపేట: వృత్తిపట్ల అంకిత భావంతో పనిచేసిన హెచ్‌ఎం మంతు రామచంద్రారెడ్డి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. కొత్తపేట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం మంతు రామచంద్రారెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభ బుధవారం నిర్వహించారు. నిజాయతీగా విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. రామచంద్రారెడ్డి, సతీమణి అనంతను శాలువా, పూలమాలలతో ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, బంధువులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. మార్కాపురం డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వరరావు, రిటైర్డ్ ఎంఈఓ మల్లారెడ్డి, ఎంఈఓలు బి.కాశయ్య, చేగిరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శేషశయనారెడ్డి

గిద్దలూరు రూరల్: గిద్దలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాలుగుళ్ల శేషశయనారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఉదయగిరి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ ఉస్మాన్ షరీఫ్, జాయింట్ సెక్రటరీగా చల్లగాలి పోలయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ప్రత్యేకంగా అభినందించారు.

తెప్పోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

రాచర్ల: దేవస్థానం సమీపంలోని నీటి గుండంలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే నెమలిగుండ్లరంగనాయకస్వామి తెప్పోత్సవానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలిపారు. తెప్పోత్సవం నిర్వహించే సమయంలో నీటి గుండం వద్ద ప్రత్యేక పోలీస్ బలగాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



వెంకాయమ్మకు స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు

ముండ్లమూరు: మండలంలోని లక్ష్మీనగర్‌లో బుధవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రయుక్తంగా మూడు రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించారు. మూడో రోజు బుధవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటు, బొడ్డురాయి ప్రతిష్ఠ కార్యక్రమాల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వెంకాయమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ప్రభంజనం



ఫ్యాన్ గుర్తు చూపుతున్న తాటిపర్తి, పక్కన చెవిరెడ్డి



నామినేషన్ ర్యాలీలో జన సందడి



స్వచ్ఛందంగా తరలి వచ్చిన అశేష జనవాహిని

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ నామినేషన్ కార్యక్రమానికి బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కొలుకుల రోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి నిర్వహించిన ర్యాలీ అగ్రభాగాన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ వెన్నా హనుమారెడ్డి, ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ యనమాల నాగార్జున యాదవ్ నిలిచారు. దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు ర్యాలీలో ప్రజలు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి యువత మోటారు బైక్ ర్యాలీగా వచ్చి సందడి చేశారు. రెండు ప్రాంతాల్లో అభిమానులు నాయకులకు గజమాలలు ఏర్పాటు చేశారు. పచ్చ కూటమికి దడ పుట్టేలా పట్టణంలో ఎక్కడ చూసినా జనసునామీ కనిపించింది. ర్యాలీ సందర్భంగా శ్రీమతి ఇమ్మడిశెట్టి నారాయణమ్మ, ఈశ్వరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ర్యాలీలో పార్టీ నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి వెంకటరెడ్డి, ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, షేక్.అబ్దుల్ మజీద్, పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ఇంటి వద్దకే పాలన

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో ఇంటి వద్దకే పాలన కొనసాగించారని గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని రాచర్లగేటు సెంటర్, చిన్నమార్కెట్ సెంటర్, గణేష్‌నగర్ ప్రధాన వీధుల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ఒక్కసారి ఆలోచన చేసి బాధ్యతగా ఓటు వేయాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. చైర్మన పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపిక, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నంద్యాల బాలు, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, గుల్లా రామకృష్ణారెడ్డి, డాక్టర్ భూమా నరసింహారెడ్డి, కడప వంశీధరరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గర్రె చిరంజీవి, బాదం గోపాల్, పర్చూరి నాగేశ్వరరావు, కోటా సత్యనారాయణ, కోటా రఘు, పోలేపల్లె శివ, కాపు సంఘ నాయకులు కావేటి ఈశ్వర్‌నాయుడు, ముద్దర్ల శ్రీను, జానకి రంగనాయకులు, అంగం వాసు, ఓబులరావు యాదవ్, దేమా శ్రీరాములు యాదవ్, సమాదులు కాశయ్య యాదవ్, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునీల్‌రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, బాలచెన్నయ్య, గోడి వెంకటేశ్వరరెడ్డి, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, మైనార్టీ నాయకులు గఫూర్, లతీఫ్‌ఖాన్, టైలర్‌బాషా, దళిత సంఘ నాయకుడు మత్తయ్య, జయరావు, సూరేపల్లె రామకృష్ణ పాల్గొన్నారు.

కందులాపురంలో ఎన్నికల ప్రచారం



కందులాపురం ఎన్నికల ప్రచారంలో కృష్ణమోహన్‌రెడ్డి

కంభం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కందులాపురంలో ముమ్మరంగా ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, శివారెడ్డి, నేరెళ్ల శ్రీను, సబ్బసాని సాంబశివారెడ్డి, తలపాటి అంకయ్య, గురవయ్య, ఖాసిం, అఫ్రోజ్, ప్రభాకర్, రసూల్, జేమ్స్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

అన్నాను గెలిపించండి



ప్రచారం చేస్తున్న అన్నా దుర్గాకుమారి

మార్కాపురం: మార్కాపురం అసెంబ్లీ నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నా రాంబాబు సతీమణి దుర్గాకుమారి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులతో కలిసి బుధవారం 13 వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గాన్ని అన్నా రాంబాబు అన్నివిధాలా అభివృద్ధి చేస్తారని, ఇక్కడే ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఆయనకు ఎటువంటి వ్యాపారాలు లేవన్నారు. కౌన్సిలర్లు దారివేముల హర్షిత, డాక్టర్ కనకదుర్గ, దొడ్డ భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ పోరెడ్డి అరుణ, ఉత్తమ్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్, కౌన్సిలర్ షెక్షావలి, కరీముల్లా, ఖలీల్, రామిరెడ్డి, గఫూర్, శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాకుమారి, కౌన్సిలర్లను పలువురు ఘనంగా సన్మానించారు.

రేపు సర్వసభ్య సమావేశం

మార్కాపురం రూరల్: మార్కాపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తోట చందన తెలిపారు. సమావేశానికి మార్కాపురం ఎంపీపీ బండి లక్ష్మీదేవి అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి మండలంలోని అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అందరూ హాజరుకావాలని ఆమె కోరారు.

45 మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్కాపురం: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు బుధవారం తనిఖీలు చేపట్టారు. మద్యం అక్రమంగా తరలిస్తున్న నలుగురిని గుర్తించి అరెస్టు చేసి వారి నుంచి 45 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు



ఉమామహేశ్వరరెడ్డిని వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్

కురిచేడు: మండలంలోని పడమరవీరాయపాలెంలో టీడీపీకి చెందిన 25 కుటుంబాల వారు బుధవారం వైఎస్సార్ సీపీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారిని డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చెన్నశెట్టి వెంకటేశ్వర్లు, మల్లెల నరసింహారావు, మేకల వెంకటేశ్వర్లు, మల్లెల శ్రీను, మల్లెల చౌడయ్య, ఆకుల కోటేశ్వరరావు, చెన్నంశెట్టి వెంకటస్వామి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, మేకల వడ్డె కాసులు, మేకల సుబ్బయ్య, మేకల సువర్ణ, మేకల సురేష్, కామిశెట్టి చౌడయ్య, మేకల ప్రసాద్, కాశినేని వెంకటేశ్వర్లు ఉన్నారు. ఊట్ల వెంకటేశ్వర్లు, గోగులముడి లింగారెడ్డి, పోకూరి సుబ్బారావు, తాళ్లూరి ఆంజనేయులు, కొండమీద మల్లికార్జున, పులిగుజ్జు చిన కోటేశ్వరరావు, ఊట్ల పోలయ్య, జల్లి దేవయ్య, చింతపల్లి సామేలు ఉన్నారు. బీజేపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబరు షేక్ మీరావలిని శివప్రసాదరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. షేక్ ఖాశీం, అనుగొండ వెంకటనారాయణ ఉన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని నేకునాంబాద్‌లో టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ సోషల్ మీడియాకు చెందిన బత్తిన చలమయ్య ఆధ్వర్యంలో ఐదు టీడీపీ కుటుంబాలు పార్టీలోకి వచ్చాయి. వీరందరికీ కృష్ణమోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీరాములు, టి మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

మార్కాపురం: మండలంలోని వేములకోట గ్రామానికి చెందిన పలువురు టీడీపీ గ్రామ ముఖ్యనాయకులు, కార్యకర్తలు బుధవారం మార్కాపురంలోని ఎమ్మెల్యే అన్నా రాంబాబు నివాసానికి వచ్చి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో కార్యకర్తలకు మంచి గుర్తింపు ఉంటుందని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలన్నారు. వైఎస్సార్ సీపీలో చేరిన తిరుమలరెడ్డి కాశిరెడ్డి, మోహన్‌రెడ్డి, పాపయ్య, శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ తాము అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో గుమ్మా చిన్న ఆవులయ్య, కొండయ్య, జి.కోటయ్య, ఓ వెంకటేశ్వర్లు, మేడికొండ నారాయణ, ఓబులదిన్నె వెంకట్, తిరుమలరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గుంజె వెంకటరత్నం, వెంకటేశ్వర్లు ఉన్నారు. ఎంపీటీసీ నంద్యాల వీరయ్య, నాయకులు గురవయ్య, లక్ష్మిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, ఆవులయ్య పాల్గొన్నారు.

కంభం: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలోకి భారీగా వలసలు వస్తున్నారని గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. కంభం మాజీ సర్పంచ్ స్టార్ బాషా ఆయన అనుచరులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ విజయం కోసం తనవంతు కృషి చేస్తానని పార్టీలో చేరిన వారు తెలిపారు. స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీబేగ్, డాక్టర్ మగ్బుల్ బాషా, సొసైటీ చైర్మన్ ఫజుల్లా రహమాన్, గన్నేపల్లి మాజీ సర్పంచ్ మౌలాలీ, బాబు, సుల్తాన్, ఆచారి, ఖలీల్, ఎంపీటీసీ రఫీ, బాజీద్ పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరిక

దర్శి: పట్టణంలోని సందువారి పాలేనికి చెందిన జనసేన ప్రధాన నాయకులు, టీడీపీ నాయకులు ఐదు కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పార్టీలో చేరిన సందు కోటి, చిమ్మా రామారావు, గురునాథం, కృష్ణలకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కష్ట పడి పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబం స్థానికంగా ఉంటూ అందరినీ కలుపుకుపోయే మంచి గుణం ఉందని చెప్పారు.

టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు వైఎస్సార్ సీపీలో చేరిక

పుల్లలచెరువు: పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేసిన కుందురు ఉమామహేశ్వరరెడ్డి బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి.. ఉమామహేశ్వరరెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ టీడీపీలో పెత్తందార్ల పెత్తనం ఎక్కువగా ఉందని, వైఎస్సార్ సీపీలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. మండలంలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అన్నా



ఎమ్మెల్యే కేపీ సమక్షంలో పార్టీలో చేరిన కంభం మాజీ సర్పంచ్ స్టార్ బాషా



కండువా కప్పి ఆహ్వానిస్తున్న బూచేపల్లి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి



కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు

పొదిలిలో జైత్రయాత్రలా సాగుతున్న అన్నా ప్రచారం



అన్నా రాంబాబుకు హారతిస్తున్న మహిళలు

పొదిలి: మార్కాపురం అసెంబ్లీ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన బలం జగనన్నే అని.. ఆయన సైనికుడిననీ.. మీ ఆశీస్సులు అందించి మే 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఎమ్మెల్యే ఓటు తనకు, పార్లమెంటు ఓటు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన పొదిలి మండలం అక్కచెరువు, తుమ్మగుంటలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యకర్తలు, అభిమానుల జై జగన్ నినాదాల మధ్య జైత్రయాత్రలా సాగిన ప్రచారంలో అన్నా రాంబాబుకు పలువురు మహిళలు హారతులిచ్చి పూలుచల్లి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాననీ, అన్నీ విధాలా పొదిలి అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు తోడుగా ఉంటాననీ, ప్రజల అడుగులో తాను భాగస్వామిగా ఉంటాననీ, కష్టసుఖాల్లో అండగా ఉంటానని రాంబాబు చెప్పారు. హనీమూన్ శ్రీనివాసరెడ్డి, యక్కలి శేషగిరి, అక్కచెరువు సర్పంచ్ సుబ్బారెడ్డి, తుమ్మగుంట సర్పంచ్ నారాయణరెడ్డి, జువ్వలేరు సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, బీరం కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అన్నా రాంబాబుకు ఘన స్వాగతం పలికారు. మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, యేసేబు, మందరపు శ్రీనివాసరెడ్డి, ఎస్. వెంకటేశ్వరరెడ్డి, హసన్‌వలి, వెంకటరావు, జూపల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.

అన్నా, చెవిరెడ్డిలకు మద్దతు ఇవ్వండి



మాట్లాడుతున్న పీఎల్‌పీ యాదవ్

కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మద్దతు ఇచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షుడు పీఎల్‌పీ యాదవ్, నాయకులు సాదం వీరయ్య యాదవ్ కోరారు. అన్నా, చెవిరెడ్డిల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం మండలంలోని గొట్లగట్టులో వారు ఎన్నికల ప్రచారం చేశారు. అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే అన్నా, చెవిరెడ్డిలను గెలిపిస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండదండలతో నియోజకవర్గం రూపురేఖలు మారతాయని వారు అన్నారు. అన్నా, చెవిరెడ్డిల విజయం కోసం తమ మద్దతు ఉంటుందని గొట్లగట్టు యాదవ సంఘం నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. యాదవ సంఘ నాయకులు, మాజీ సర్పంచ్‌లు నాగం బాలగురవయ్య, బత్తుల మాలకొండయ్య, నాయకులు ఉబ్బరపు చినకాశయ్య, పెదకాశయ్య, అనుకు రామయ్య, కడెం రమణయ్య, నాలి రామయ్య, గోళ్ల రామయ్య, ఆర్యవైశ్య సంఘ నాయకులు జి.శ్రీనివాసులు ఉన్నారు.

దొనకొండలో వైఎస్సార్ సీపీ ప్రచారం



వృద్ధురాలిని ఓటు అడుగుతున్న నందిని

దొనకొండ: వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం దొనకొండలో బుధవారం ఉత్సాహంగా సాగుతోంది. పార్టీ మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్న దేవానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి సతీమణి నందిని పాల్గొన్నారు. మహిళలు పూలతో స్వాగతం పలికారు. ఒబ్బాపురం, గుట్టమీదపల్లి, ఎస్టీ కాలనీ, జగనన్న కాలనీ, ఎన్‌టీఆర్ కాలనీ వీధుల్లో తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మళ్లీ మనం జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఎండను సైతం లెక్క చేయకుండా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, మండల కో ఆప్షన్ షేక్ గఫార్, దొనకొండ టౌన్ ఎంపీటీసీలు గుంటు అమ్మాజీ అజయ్, తాళ్లూరి లక్ష్మీ నగేష్, సయ్యద్ సైరాబాను, ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, యద్దనపూడి జాన్‌ప్రకాష్, బత్తుల వెంకట సుబ్బయ్య, సయ్యద్ ఆయూబ్, షేక్ సలీం, ఎస్‌ఏపీ శ్రీనివాసులు, మోడి బాలయ్య, చీర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి అన్నా ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న సర్పంచ్, నాయకులు

తర్లుపాడు: మండలంలోని మంగళకుంటకు చెందిన తంగిరాల రాజేష్ ఇటీవల తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడు విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు.. రాజేష్ ఆరోగ్యంపై స్థానిక సర్పంచ్ గుమ్మా రాజేంద్రప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. తన వంతుగా 20 వేల రూపాయల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందించారు. త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ కందుల సుజాత, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, పార్టీ నాయకులు శివన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



బేస్తవారిపేట: ఎంపీడీఓ పార్వతికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు



పుల్లలచెరువు: గంగవరంలో రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్లు

బేస్తవారిపేట: మండలంలోని నేకునాంబాద్ పంచాయతీలోని వలంటీర్లు మొత్తం బుధవారం రాజీనామా చేశారు. నేకునాంబాద్, చింతలపాలెం, గొట్టమిండ్లకు చెందిన 10 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ పార్వతికి అందచేశారు. ప్రతిపక్ష పార్టీలు తమ పట్ల అనుచితంగా వ్యవహరించడంపై మనస్తాపం చెందినట్లు చెప్పారు.

అర్ధవీడు (బేస్తవారిపేట): మండలంలోని యాచవరం సచివాలయ పరిధిలోని వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. 11 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సాంబశివరావుకు అందచేశారు. ప్రతిపక్షాలు వలంటీర్లను చిన్నచూపు చూడటం, తమపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో రాజీనామా చేస్తున్నట్లు వలంటీర్లు ప్రకటించారు.

పుల్లలచెరువు: మండలంలోని గంగవరం సచివాలయంలోని 12 మంది వలంటీర్లు బుధవారం రాజీనామాలను కార్యదర్శికి అందజేశారు. కార్యదర్శి మాట్లాడుతూ ఈ రాజీనామాలను ఎంపీడీవోకు అందజేస్తారని తెలిపారు. వలంటీర్లు మాట్లాడుతూ ప్రతిపక్షాలు తమ గురించి మాట్లాడే మాటలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, తమకు ఉపాధి చూపిన జగనన్నకు ప్రచారం చేసేందుకు రాజీనామా చేస్తున్నామని ప్రకటించారు.

మార్కాపురం రూరల్: మండలంలో వివిధ గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 37 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా ఎంపీడీఓ తోట చందనకు బుధవారం అందచేశారు. జగనన్నను మరొకసారి సీఎంగా గెలిపించుకునేందుకు తామంతా కలిసి కష్టపడి పనిచేసి అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయానికి కృషి చేస్తామన్నారు. కోలభీమునిపాడు, నాయుడుపల్లి, పెద్దనాగులవరం, బోడపాడు, గోగులదిన్నె, గొట్టిపడియ గ్రామాలకు చెందిన వలంటీర్లు రాజీనామా చేశారు.

దొనకొండ: మండలంలోని వద్దిపాడు పంచాయతీకి చెందిన ముగ్గురు వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్‌కు రాజీనామా పత్రాలు అందజేశారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చేస్తామని వలంటీర్లు తెలిపారు.

కొనకనమిట్ల: వైఎస్సార్ సీపీ విజయం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. బుధవారం మండంలోని గొట్లగట్టు, చినారికట్ల గ్రామ వలంటీర్లు 36 మంది రాజీనామాలు చేసి ఆ పత్రాలను ఎంపీడీఓ సుగుణమ్మకు అందజేశారు. మార్కాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయం కోసం తాము పనిచేస్తామని వలంటీర్లు వెల్లడించారు.

ముండ్లమూరు: మండలంలోని పులిపాడు సచివాలయ పరిధి వలంటీర్లు బుధవారం రాజీనామాలను ఎంపీడీఓ శంకరరావుకు అందజేశారు. రాష్ట్రంలో జగనన్నను ముఖ్యమంత్రిగా, దర్శిలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే లక్ష్యంగా పని చేసేందుకు తాము రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు తెలిపారు.

దర్శి: మండలంలోని రాజంపల్లి గ్రామానికి చెందిన 20 మందికి పైగా వలంటీర్లు స్వచ్ఛందంగా మూకుమ్మడి రాజీనామాలు చేశారు. పత్రాలను ఎంపీడీఓ హనుమంతరావుకు అందజేశారు. దర్శిలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించుకోవాలనే ఉద్దేశంతో తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జేసీఎస్ కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, ఎంపీపీ గోళ్లపాటి సుధాఅచ్చయ్య, సర్పంచ్ వనం విజయ్ పాల్గొన్నారు.